


WWW.GAYATHRINEWS.COM

APTEL/26/A3646

# గాయత్రి న్యూస్

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 02-06-2026 సంపుటి : 1 సంచిక :09 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## విద్వేషాలు సృష్టించేందుకు వైకాపా కుట్ర

### "రాష్ట్ర రైతుల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేలా చర్యలు చేపడుతున్నాం.



- గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే వెంటనే రద్దు చేసేవారని.. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 నెలల వరకు ఇస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో కుటుంబానికి దాదాపు 3, 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ పరిధిలోని చామవరంలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. నేరుగా పేదవాడి ఇంటికొచ్చి పింఛను ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. కేవలం ఈరోజు బాగుంటే చాలు అని భావించొద్దు. భవిష్యత్ కూడా బాగుండాలని ఎన్నో ప్రణాళికలు చేపట్టాం. రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. పరిశ్రమలు వస్తే.. మనవాళ్లు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. విశాఖలో గూగుల్ సంస్థ రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్ర యువత నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగాలు అందిపుచ్చుకోవాలి.



## రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు నోటిఫికేషన్

ఏపీ సహా 10 రాష్ట్రాల్లోని రాజ్యసభ స్థానాలకు, మూడు రాష్ట్రాల శాసన మండలి స్థానాల కు ఈసీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ స్థానాలతో పాటు పదవీకాలం ముగియకుండానే ఖాళీయైన మూడుస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు.దీంతో మొత్తం 27 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది

## ఏపీలో జూన్ 7 నుంచి యోగా కార్యక్రమాలు.. వీడియోల కోసం ప్రత్యేక నంబర్



ఏపీలో జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సారి 2.5 లక్షల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని, వెస్టన్ బైపాస్‌లో 25 వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## మహారాష్ట్ర సీఎంతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ.. పెట్టుబడులు, విద్యావిధానాలపై చర్చ

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.



## మళ్లీ భగ్గుమన్న హార్ముజ్: అమెరికా-ఇరాన్ పరస్పర దాడులు



శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.

## 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తేనే ఓట్లు అడుగుతామని ప్రమాణం చేస్తారా?



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ రైతు డిస్కంతో అన్నదాతలకు ఉరితాడని వ్యాఖ్య ప్రైవేటీకరణ కుట్రలో భాగమని ధ్వజం
- 'రైతు డిస్కం ఏర్పాటు అనేది ఓ తుగ్లక్ చర్య. ప్రైవేటీకరణ కుట్రలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నారు. ఉత్తర డిస్కం, దక్షిణ డిస్కంలపై కొత్త అప్పులు తేవడానికి ఆడుతున్న నాటకం.

కొత్త వ్యవస్థ అమలైతే రైతుల పాలిట ఉరితాడుగా, ప్రాజెక్టులకు శాపంగా మారనుంది. తాగునీటి ప్రాజెక్టులకు కరెంటు కొరత ఏర్పడుతుంది. రైతు డిస్కం నిర్ణయాన్ని విరమించుకోవాలి. రైతులకు అన్యాయం జరిగితే భారాస చూస్తూ ఊరుకోదు. అవసరమైతే మరో ఉద్యమం చేపడతాం' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

## హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ



నగరంలో జూన్ 2న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి నిరాకరిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో తెలంగాణ జనసేన నేతలు కోర్టును ఆశ్రయించారు.

## పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ఆగ్రహం



## డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు అవాస్తవం: ఏపీ స్పోర్ట్స్ స్పెషల్ సీఎస్



# భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలి

**– కార్మికుల సంక్షేమ నిధులను అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు.**
**– జీలుగుమిల్లిలో ఏఎల్‌ఓ లతా కుమారికి సమస్యలు వివరించిన సిఐటియు నాయకులు.**
**– సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్.**

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

2019 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేసి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి పర్యటనకు వచ్చిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏఎల్‌ఓ) లతా కుమారిని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న వేలాది మంది కార్మికులకు 2019 నుంచి సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అర్హులైన కార్మికులు దరఖాస్తులు సమర్పించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి రావాల్సిన సంక్షేమ నిధులు అందకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం 2026 ఏప్రిల్ 1 నుంచి వచ్చే దరఖాస్తులను మాత్రమే అమలు చేస్తామని చెబుతూ, గతంలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌పై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలను నిలిపివేయడం సరైన విధానం కాదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు కార్మికుల హక్కు అని, వాటిని సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికుల పేరుతో సేకరించిన నిధులను వారికి అందించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం కార్మికుల నమోదు, రెన్యువల్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యం, ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ సహాయం అందించడం,



కార్మికుల భద్రతా చర్యలు, ఇతర సంక్షేమ అంశాలపై కూడా ఏఎల్‌ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించి అర్హులైన కార్మికులకు సంక్షేమ నిధులు విడుదల చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని యర్నం సాయికిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో.కన్వీనర్ షేక్ వలిపాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సలీమ్ పాషా,సుందరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తోట సత్యనారాయణ, నాయకులు యడ్ల రాంబాబు, బాలుషా, కాకునూరి హరిబాబు, తోట రమేష్, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఏపీడబ్ల్యూజే విలేకరులు



గాయత్రి న్యూస్

ఎన్టీఆర్ జిల్లానందిగామలో ని చందర్లపాడు బస్టాండ్ నందు రోహిణి కార్తె ఎండలు దృష్టిలో పెట్టుకొని నందిగామ నియోజకవర్గం లోని చుట్టుపక్కలలి గ్రామాల నుండి విచ్చేసి ప్రజానీకానికి పట్టణంలోని పేదలకు వృద్ధులకు పాద చారులకు ఎండ తీవ్రతకు ఎలాంటి ఆరోగ్య సమస్య కలగకుండా ఉండేందుకు ఎండ తీవ్రతకు వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేసిన నందిగామ ఏపిడబ్ల్యూజే ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏ,నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా నందిగామ నియోజకవర్గ జర్నలిస్టులు

## నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌కు యువత బుద్ధి చెబుతుంది

శ్రీకాళహస్తి, జూన్ 1,గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



నిరుద్యోగ యువతపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య విమర్శించారు. కష్టపడి చదివి, అర్హత సాధించి ఉద్యోగాలు పొందిన యువతి, యువకులపై విషప్రచారం చేయడం దారుణమన్నారు.గతంలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిన జగన్, ఇప్పుడు డీఎస్సీ నియామకాలపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ, ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు.యువత ఆశలను దెబ్బతీసే రాజకీయాలకు ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని సుబ్బయ్య హెచ్చరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత ఏకమై పనిచేస్తోందని, రానున్న రోజుల్లో యువతి, యువకులే జగన్‌ను రాజకీయంగా తరిమికొట్టడం ఖాయమని అన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెంపుపై రైతు సంఘం ఆందోళన

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఏలూరు జిల్లా, నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో సీపీఎం అనుబంధ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరల పెంపు నామమాత్రంగానే ఉందని విమర్శించారు. పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచకుండా రైతులను తీవ్రంగా అవమానించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తుల ధరలను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ జీవో ప్రతులను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్.కార్యక్రమం



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం లో మాజీ ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా వైసీపీ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరావు, కారుమూరి సునీల్ కుమార్, జిల్లా ఎస్.ఐ.ఆర్. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి పోతుల శివారెడ్డి , మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాదరావు ,పోలవరం నియోజకవర్గ పరిశీలకులు కనుమూరి శివరామరాజు, ఏలూరు జిల్లా ఎంపిపి ఛాంబర్ అధ్యక్షులు పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు.నియోజకవర్గంలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల కన్వీనర్లు తాంగ్ర రాజేశ్,కేసు గాని శ్రీనివాసరావు,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 1, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు.ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సేవల కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.పెన్షన్ సొమ్ము నేరుగా ఇంటికే అందుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో నవీన్ కుమార్



శ్రీకాళహస్తి, జూన్ 1,గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్

పట్టణంలోని 2, 3వ వార్డుల్లో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పథకం: నెమళ్లూరు బుజ్జి

శ్రీకాళహస్తి, జూన్ 1, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదలకు అండగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని 22వ వార్డు ఎన్టీఆర్ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నెమళ్లూరు బుజ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. అర్హత ఉన్న మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలో సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు చెంబెటి బాలయ్య, శివకుమార్, హరి శివ, వాసు, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనముల వేలం పాట

గాయత్రి న్యూస్

నందిగామ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ఎక్సైజ్ నేరములకు పలుబడ్డ వాహనములను ది: 04.06.2026 తేదిన మధ్యనము వెలము వేయుటకు ఎక్సైజ్ అధికారులు నిర్ణయించారు. ఈ వాహన వెలములో మొత్తం 4 వాహనములు కలవు, కావున ఆశక్తిగలవారు నందిగామ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించగలరు

## అక్రమ వెంచర్లను తొలగించిన మున్సిపల్ కమిషనర్ లోవరాజు

గాయత్రి న్యూస్



నందిగామ నగర పంచాయతీ కమిషనర్ జీ. లోవరాజు ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో అక్రమ వెంచర్ తొలగింపు స్థానిక నందిగామ పట్టణ పరిధిలో నేషనల్ హైవే ను ఆనుకుని రమణ కాలనీ నాగేంద్ర స్వామి గుడి రోడ్డులో ఎన్ ఎస్ పి కాలువను ఆనుకుని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ వెంచర్లను ధ్వంసం చేసిన నందిగామ నగర పంచాయతీ టి పి ఒ శిరీషఈ సందర్భంగా టి పి ఓ మాట్లాడుతూ పేద మరియు మధ్య తరగతి ప్రజల సొంతింటి కలలను ఆసరాగా చేసుకుని కొంతమంది రియల్టర్ లు నగర పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు వేసి ప్రజలకు అంటగడుతున్నారని అన్నారు.ప్రజలు ముందు జాగ్రత్తతో అవగాహన కలిగి అక్రమ వెంచర్లలో ఎలాంటి కొనుగోళ్లను చేయవద్దని ప్రజలను కోరారు

## సిరిపురంలో పింఛన్ల పంపిణీ లో అధికారులతో పాటు టిడిపి నాయకులు

గాయత్రి న్యూస్



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ప్రతిపాదనలతో ఈరోజు మేడికొండూరు మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసే అధికారులతో పాటు, గ్రామ నాయకులు కూడా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సుడిగాలి పర్యటన చేశారు. పింఛన్ల పంపిణీ సిబ్బంది అనేక ఇబ్బందులకు గురయ్యారు, సర్వర్ సరిగా రాక మొరాయించడంతో నిరుత్సాహము చెందిన పంపిణీ అధికారులు నిరుత్సాహం చెందినా గాని పట్టు వదలని విక్రమార్కుడిలా ఎట్టకేలకు పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. గ్రామంలో పింఛన్ల పంపిణీ అధికారులతో పాటు సిరిపురం గ్రామ తెలుగుదేశం పార్టీ , గ్రామ అధ్యక్షుడు కడియాల హనుమంతరావు, గ్రామ యూనిట్ ఇంచార్జ్ మద్రిపూడి రాంబాబు,సిరిపురం గ్రామ ఐదో వార్డు మెంబర్ నూర్ భాషా లాల్ అహ్మద్ మరియు బూత్ కన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని పింఛన్దారులకు పెన్షన్లు అందజేశారు.

# పారదర్శకత, చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం

**– ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తోంది– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



గాయత్రి న్యూస్
కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సుడిగాలి పర్యటన చేపట్టి నాలుగు మండలాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి, పారదర్శకతతో పాలన సాగిస్తోందని, దీనికి నిదర్శనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఒక నియోజకవర్గంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు అందిస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట మండలంలోని జగ్గంపేట, నరేంద్రపట్నం, గొల్లలకుంట; గోకవరం మండలంలోని తిరుమలయపాలెం; గండేపల్లి మండలంలోని కే గోపాలపురం, ఎన్‌టి రాజాపురం; కిర్లంపూడి మండలంలోని తామరాడ, ఎస్ తిమ్మాపురం గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు తుని నియోజకవర్గంలోని చామవరంలో పెన్షన్ పంపిణీ ప్రారంభించారని, తాను నాలుగు మండలాల్లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. సాయంత్రం 6 గంటలకు గోకవరంలో ఏకలవ్యుడి విగ్రహ ఆవిష్కరణతో నేటి కార్యక్రమాలు పూర్తవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, రాష్ట్ర నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, జగ్గంపేట, గోకవరం మండలాల అధ్యక్షులు జీనుమణి బాబు, పిల్ల చంటిబాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలయపాలెం, కే గోపాలపురం సర్పంచ్‌లు పి శివాజీ, పాతాళ గనిరాజు, పరిమి గోవిందరాజులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో మలేరియా నివారణ సాధ్యం

**– వైద్య అధికారులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీ కళ**



గాయత్రి న్యూస్
ప్రతి సంవత్సరం జూన్ నెలలో మలేరియా వ్యతిరేక మాస ఉత్సవంగా నిర్వహిస్తారని, వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సమయంలో దోమల పెరుగుదల ఎక్కువగా ఉండటం వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రవికుమార్ అనిల్ కుమార్ మేరీ శ్రీకళలు పేర్కొన్నారు జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా సోమవారం మలేరియా వ్యతిరేక ప్రతిజ్ఞ, మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని పై విధంగా అన్నారు మలేరియా వ్యతిరేక ప్రతిజ్ఞను ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమని వైద్య అధికారులు తెలిపారు తరచుగా జ్వరం రావడం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, అధిక చెమటలు, బలహీనత, నీరసం మలేరియా లక్షణాలని వైద్యాధికారులు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని ఆశా కార్యకర్తను గాని ఆరోగ్య కార్యకర్తను గాని సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు ప్రతి శుక్రవారం విధిగా డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మల్లేశ్వర రావు, శివుడు, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ రాజ్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు

# పించన్ పంపిణీతో పాటు గ్రామాభివృద్ధిపై దృష్టి.

**-ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి.**



గాయత్రి న్యూస్
ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, స్థానిక నాయకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుల ఇంటి వద్దకు సకాలంలో చేరాలని ఆయన ఆకాంక్షించారు. పింఛన్ పంపిణీ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్థానిక ప్రజల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై వారి సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు మెనూ తప్పనిసరిగా పాటించాలి



గాయత్రి న్యూస్
పీఎం పోషణ కార్యక్రమంలో భాగంగా 2026 – 27 విద్యా సంవత్సరానికి గాను కుక్ కం హెల్పర్స్ కు ఎం.డి.ఎం (మధ్యాహ్న భోజన పథకం)నిర్వహకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల కేంద్రం అమృతలూరు జడ్పీహెచ్ స్కూల్ నందు సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేపల్లె డివిజన్ స్టేట్ లెవెల్ రిసోర్స్ పర్సన్ కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం కోసం బలవంతమైన ఆహారం తీసుకునే విధానం గురించి,విటమిన్స్ మరియు ఖనిజాల గురించి వివరించారు.విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా, పరిశుభ్రంగా,రుచికరంగా వండాలన్నారు.మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ప్రతి ఒక్కరూ పాఠశాలలో మెనూ వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమృతలూరు మండల విద్యాశాఖాధికారి – 2,కె.రమేష్ బాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నిర్వాహకులు నిర్వహించవలసినటువంటి పద్ధతుల గురించి వివరించడం జరిగింది.అమృతలూరు మండల విద్యాశాఖాధికారి – 1, సి.హెచ్, వనజాక్షి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాగిజావను తీసుకుని పిల్లలకు సరైన పద్ధతిలో అందించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం అనంతరం వంటల పోటీలు నిర్వహించారు.వంటల పోటీలలో విజేతలు అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, విక్టోరియా,మరియమ్మ లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెదపూడి క్లస్టర్ హెచ్.ఎం,పి.లక్ష్మి,సి.ఆర్.ఎం.టి లు .ప్రసాదరావు,ఎం.ప్రశాంత కుమారి,కే.భాస్కరరావు,పి.ఎల్, ప్రసన్న,ఎంఆర్సి అటెండర్ ఎం. రామలింగేశ్వరరావు,మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాగిమను పెంటలో డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



గాయత్రి న్యూస్
పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం రాగి మనపెంట గ్రామపంచాయతీ సచివాలయం సమీపం నందు రోడ్డు మీద డ్రైనేజీ నీళు వెళుతున్న దాన్ని గ్రామస్తులు అభ్యర్థన మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ నాయుడు మరియు ధరణినాయుడు, సూచనలతో డ్రైనేజ్ పనులను పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ మరియు తెలుగుదేశం మాజీ యూత్ ప్రెసిడెంట్ గిరి,రాగి మాను పెంట యూనిట్ ఇంచార్జ్ బాలకృష్ణ నాగరాజు నాయుడు మరియు స్థానిక నాయకులు అందరూ కలసి పర్యవేక్షించడం జరిగినది తరువాత పరిసర గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తారు రోడ్డు మీద డ్రైనేజీ వాటర్ వెళుతుండడాన్ని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఈ పని పూర్తి చేసినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**– సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం)**



గాయత్రి న్యూస్
ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లిసీఎం) పేర్కొన్నారు. సోమవారం గండేపల్లి మండలం యల్లమిల్లి లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. తెల్లవారక ముందే ఇంటి ముందరకు పంచాయతీ అధికారులతో కలిసి నాయకులు పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యల్లమిల్లి గ్రామ టిడిపి నాయకులు సచివాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, జూన్ 1, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్**
రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పూసలవీధి 18వ వార్డులో స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఉమేష్, గాలి చలపతి నాయుడు, మిన్నలి రవి, వజ్రం కిషోర్, చాన్ బాషా, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ-వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్

- క్వార్టర్స్ కేటాయించేలా చర్యలు తీసుకోండి
- మైలవరం ఎమ్మెల్యే వసంతకు కాంట్రాక్టు కార్మికుల వినతి



గాయత్రి న్యూస్
రాష్ట్రంలోని పలు థర్మల్ పవర్ స్టేషన్లలో కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించిన విధంగానే ఎన్టీటీపీఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అధికారికంగా క్వార్టర్స్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే వసంతను గొల్లపూడిలోని కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ జెన్ కో యాజమాన్యం తమను క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే వసంతను కోరారులి. సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వసంత ప్రస్తుతం ఎన్టీటీపీఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా క్వార్టర్స్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి తాను లేఖ రాస్తానని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులు కొల్లి మురళి, జంపన సతీష్, ఎన్.సురేష్, జి.మహేష్, ఎం.బద్రీనాథ్, సామాజిక కార్యకర్త నల్లమోతు ప్రసన్న బోస్ తదితరులు పాల్గొన్నారు.

# అమృతలూరు పీహెచ్సి ని ఎంపీపీ ఆకస్మికతనిఖీ - వైద్యాధికారిణి గైర్హాజరపై ఆగ్రహం



గాయత్రి న్యూస్
బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ,రాపర్ల నరేంద్ర కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆ సమయంలో వైద్యాధికారులు గైర్హాజర్ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మే నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో గ్రామంలో ఓ ఐదు సంవత్సరాల బాలుడిని త్రాచు పాము కాటు వేయడంతో ఆ బాలుని కుటుంబ సభ్యులు తీసుకుని పిహెచ్ఈ కి వెళ్ళగా సిబ్బంది ఎవరూ లేకుండా తలుపులు వేసి ఉండడం గమనించిన కుటుంబ సభ్యులు తెనాలి ఏరియా వైద్యశాలను ఆశ్రయించారు.సదరు విషయంపై వచ్చిన ఆరోపణపై వైద్యాధికారులతో మాట్లాడేందుకు సోమవారం ఎంపీపీ,నరేంద్ర కుమార్ పిహెచ్సి ని 10 గంటలకు ఆకస్మిక తనిఖీ చేపట్టారు.కానీ అదే సమయానికి వైద్యాధికారులు ఎవరు పిహెచ్సిలో లేకపోవడం గమనించి,సిబ్బందిని ప్రశ్నించారు.దాంతో సిబ్బంది వైద్యాధికారులు వస్తున్నారని,పాంచాళవరం వెళ్లారని పొంతన లేని సమాధానాలు చెప్పారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి,ఈ విధంగా సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం ఎంతవరకు సబబని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారుల రూములో పది ముప్పై గంటల వరకు వేచి చూసి, సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించి వెళ్లిపోయారు.

# ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ

గాయత్రి న్యూస్
తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ ( చాకలి ఐలమ్మ ) విగ్రహ నిర్మాణ పనులకు సంబంధించి మైలవరంలోని చిన్న చెరువు రజక దోబీ ఘాట్ వద్ద సోమవారం ఉదయం భూమి పూజ జరిగింది. స్థానిక రజక సంఘం నాయకులు తొలుత భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మల్లెల రాధాకృష్ణ, బుద్ధవరపు వెంకటరావు, తాళ్లూరి శేషగిరిరావు, గవ్వలపల్లి చందర్రావు ఎం నాగేశ్వరరావు , దబేర వీరభద్రరావు, తెనాలి అర్జున్ రావు, రాచూరి కృష్ణ, మల్లెల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అక్కరపాక రాజ్ కుమార్ రిటైర్మెంట్ వేడుకలు







గాయత్రి న్యూస్
సోమవారం అక్కరపాక రాజ్ కుమార్ ఎ డి ఎ రిటైర్మెంట్ వేడుకలు నెల్లూరు లో ఘనంగా నిర్వహించారు సూళ్లూరుపేట మండలం కొన్నంబట్టు గ్రామ నివాసి అయిన ఆయన వ్యవసాయ రంగంలో ఎంఎస్సీ చేసి.హూూ గ్రాూణూ గా, 34 సంవత్సరాలు వ్యవసాయ శాఖలో పనిచేసి మే నెల 31వ తేదీన పదవీ విరమణ పొందినారు. చివరగా జిల్లా వనరుల కేంద్రం. నెల్లూరులో పదవీ విరమణ పొందారు. ఆయనను అధికారులు, నాయకులు, ఉమ్మడి జిల్లా రైతులు ఘనంగా సన్మానించారు. ఆయన ఉద్యోగ కాలంలో ఎక్కువ కాలం సూళ్లూరుపేట మండలంలోని పనిచేశారు దాదాపు 25 సంవత్సరాలు సూళ్లూరుపేట మరియు చుట్టుపక్కల మండలాల్లో పనిచేసి అటు ఏవో గాను,ాూణూ గాను రైతులకు విశిష్ట సేవలు అందించారు. ఇక్కడ పనిచేసిన కాలంలో అటు రైతులతోనూ ఇటు పరిపాలకులతోను మంచి సంబంధం ఏర్పాటు చేసుకొని. ఆయన రైతులకు నిస్వార్థమైన సేవ చేశారు. ఆయన సేవకు ప్రభుత్వం అనేక పురస్కారాలు అందించడం జరిగింది. ఇదే కాకుండా వ్యవసాయ శాఖలో ఇప్పటివరకు ఎవరు పొందని జాతీయ పురస్కారం కూడా 2023 వ సంవత్సరంలో ఆయన పొందడం జరిగినది. సులూరుపేట మండలంలో ఎక్కువ కాలం పనిచేసి రైతులకు అనేక సేవలందించారు. రాయితీలలో వ్యవసాయ పనిముట్లు ఇతరకాల వ్యవసాయ రాయితీలు రైతులకు అందించారు. 2017-18 సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు సులూరుపేట డివిజన్లో సులూరుపేట, దొరవారి సత్రం,తడ మండలాల దాదాపు 5,000 మంది రైతులు పంటలు దెబ్బతిన్న రైతులకు పంటల భీమా ద్వారా 17 కోట్ల రూపాయలు అందించారు. నెల్లూరు జిల్లాకు 23 కోట్లు పంటల బీమా మంజూరు అయితే ఒక్క సూళ్లూరుపేట సబ్ డివిజన్లో ఉన్నమూడు మండలాల రైతులకు 17 కోట్ల రూపాయలు అందేటట్లు చేశారు. అంతే కాకుండా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతాంగం సాగు చేయుటకు సరైన వరి రకం లేకపోవడం వలన ఇబ్బందులు పడిన సమయంలో తను రూపొందించిన హరిత పంటలు అనే ఛానల్ ద్వారా వెలగల పొన్నూరు గ్రామ రైతు సిరసనంపేట మధు రెడ్డి పండించిన కె ఎన్ ఎం 1638 వరి రకాన్ని రైతులందరూ పరిచయం చేసి రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేశారు, ప్రస్తుతం ఈ రకం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 70 శాతం పైన రైతులు సాగు చేస్తున్నారు, లాభాలు పొందుతున్నారు ఇదే కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ టెక్నాలజీ, నానో ఎరువులు, డ్రం సీడ్ పద్ధతిలో వరి నాట్లు వేయుట, వరి నాటే యంత్రాల ద్వారా నాట్లు వేయించడం ద్వారా రైతాంగంలో ఒక నూతనమైన వరువడిని సృష్టించి రైతాంగానికి పరిచయం చేశారు . దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జాతీయ పురస్కారం 2023లో ఆయనకు ఇవ్వడం జరిగినది. దేశాన్ని ఏలే ప్రధానమంత్రి నుండి ప్రాణం పోసే డాక్టర్ వరకు రైతు పండించిన ధాన్యాన్ని ఆహారంగా తీసుకుంటారు అలాంటి రైతుకు సేవ చేసే భాగ్యం దొరికినందుకు ఆయన చాలా సంతృప్తి చెందానని తెలియజేశారు. తను స్థాపించిన హరిత పంటలు ఛానల్ ద్వారా అనేక మంది రైతులు ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ తెలంగాణలోనూ కర్ణాటకలోనూ వ్యవసాయ సాగు విధానం గురించి మెలకువలు ఎప్పటికప్పుడు తెలియజేసి అందరు రైతుల మన్న నలు పొందినారు. నెల్లూరు జిల్లాలో రైతాంగమునకు ఆయన చేసిన సేవ మరువలేనిది. సులూరుపేట మండలం వెలగల పున్నూరు గ్రామంలో సిరసనంబేటి మధు రెడ్డి అనే రైతుకు డ్రమ్స్ మెథడ్ లో మెలకువలు నేర్పించి. దానిని ఇతర రైతులకు పరిచయంచేయించి నందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు దీనిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా మధు రెడ్డి కి 17 లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఇది కూడా అతనికి సంతృప్తినిచ్చిందని తెలియజేశారు. మధు రెడ్డి పండించిన కె ఎన్ ఎం 1638 అనే వరి రకం విత్తనాల గురించి హరిత పంటలు ఛానల్ ద్వారా ప్రసారం చేయడం వలన మధు రెడ్డి దాదాపు 40 లక్షల పైన సంపాదించాడని ఆయన తెలియజేశారు. అందరూ అధికారులు ఉంటారు అలాకాకుండా ఒక ప్రత్యేకమైన పద్ధతిలో రైతులకు సేవ చేసినందుకు ఆయనను గుర్తింపు తెచ్చుకున్న అధికారిగా రైతుల హృదయాల్లో ఎల్లప్పుడూ ఉంటాడు.

# ఎన్టీఆర్ భరోసా - భవిష్యత్తుకు భరోసా

- చంద్రబాబు అంటేనే సంక్షేమం
- రూ.4000 నుండి రూ.15000 వరకు పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబుదే
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..





గాయత్రి న్యూస్
సంక్షేమాన్ని,అభివృద్ధిని సమపాలల్లో ముందుకు తీసుకువెళ్లగలిగిన సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ టిడిపి పొలిట్ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నెహ్రూ వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు ఆయన స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ దేశంలోనే పెన్షన్ అధిక మొత్తంలో ఇస్తున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఒకేసారి రూ.4వేలు రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని, అదేవిధంగా రూ. 15 వేలు వరకు చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని ఇది దేశానికే తలమానికమని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, జగ్గంపేట మండల కన్వీనర్ జీను మణిబాబు, తిరుమలయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి భరత్, భూపతిపురం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, ఉంగరాల గణేష్, దొరబాబు, కోడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ పూర్తయిన 60 మందికి మెమెంటోలు,సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం



గాయత్రి న్యూస్
చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలంలోని ఎం.ఎస్. ఫ్యాషన్స్ ఫౌండర్ మోహన్ కుమారుడు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ మదన్ ఆధ్వర్యంలో రాగిమానుపెంట పాఠశాలలో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఎన్.పీ. విక్రమ్, ఎన్.పీ. పృథ్వి సహకారం మరియు ప్రోత్సాహంతో దిగ్విజయంగా ముగిసింది.కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తిచేసిన 60 మందికి మెమెంటోలు,మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.ముఖ్యఅతిథిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్,రాగిమానపెంట క్లస్టర్ ఇంచార్జ్ రామినేని బాలకృష్ణనాయుడు,మాజీ తెలుగు యువత అధ్యక్షుడు గిరిబాబు,టీడీపీ యువనాయకుడు శ్యామ్,టీచర్స్ సతీష్, పి,ఆర్.కే బిందు,కేర్ అభి,ఎం.హరిత పాల్గొన్నారు. శిక్షణ పొందిన యువతను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాగిమానుపెంట యువత,ప్రజలు పాల్గొన్నారు.

**GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/26/A3646 .. Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.